క్లుప్తంగా

ఆలయంలో ప్రత్యేక పూజలు


హోమంలో హనుమాన్ స్వాములు

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: పట్టణంలోని మార్కండేయ కాలనీ, శాస్త్రినగర్, పూసాలలో ఉన్న హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భజన నిర్వహించారు. గురువారం పలు ఆలయాలతో పాటు మండలంలోని కాట్నపల్లి రామేశ్వర ఆలయంలో పూజారి సురేశ్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షాస్వాములు హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కాలినడకన వెళ్తున్న హనుమాన్ దీక్షాస్వాములకు రాజీవ్ రహదారి యశోద నరహరి ఫంక్షన్ హాల్ సమీపంలో పండ్లు, వాటర్ బాటిల్, మజ్జిగ, ప్యాకెట్లు, అల్పాహారం అందజేస్తున్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం చిన్నకల్వలలోని శ్రీసీతారామచంద్రస్వామి సంకట విమోచన రామభక్త హనుమాన్ ఆలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సీతారాముల కల్యాణం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం యాగశాల ప్రవేశం, భగవత్ పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, అంకురారోపణం, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భగవత్ దాసులు సుగుణాకర్‌రావు, పండితులు ఉన్నారు.

ఘనంగా మహా పడిపూజ


పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వామి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం రాత్రి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన గురుస్వామి శ్రీఅద్దెంకి సారంగాచారి ఆధ్వర్యంలో కేరళకు చెందిన శ్రీబ్రహ్మశ్రీ సజీవ్ నంబూద్రి గురుస్వామితో కేరళ సంప్రదాయం ప్రకారం పదునెట్టాంబడి పూజ ఘనంగా నిర్వహించారు. 18మెట్లకు ప్రత్యేక పూజలు చేసి 18 పడులను వెలిగించారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి


వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీవో

జూలపల్లి: పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో పద్మజ ఆదేశించారు. మండలంలోని అబ్బాపూర్, వడ్కాపూర్ గ్రామాల్లో అమ్మ ఆదర్శ పథకం కింద చేపట్టిన పనులను ఏపీవో సదానందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామీణ నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. హరితహారం నిర్వహణకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఉపాధి పనిస్థలాల ఆకస్మిక తనిఖీ


రిజిస్టర్ పరిశీలిస్తున్న ఎంపీడీవో

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధిహామీ పని స్థలాన్ని గురువారం ఎంపీడీవో ఎంఏ.అలీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకులను పరిశుభ్రం చేయడం తదితర పనులు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీల హాజరు పట్టికను పరిశీలించి కూలీలతో చర్చించారు.




ముళ్లపొదలు.. వెలగని వీధి దీపాలు

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్‌లోని పలు రోడ్లు గుంతలు, ముళ్ల పొదలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో గుంతలుగా మారిన రోడ్లు దర్శనమిస్తున్నాయి. అన్నపూర్ణకాలనీలోని ప్రజలు నిత్యం సంచరించే రోడ్డులో రోడ్డుపక్కన ముళ్ల పొదలు ఏపుగా పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అదే రోడ్డులో వీధిదీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో వెళ్లే వారికి ముళ్లపొదలు ముఖానికి తగిలి గాయాలయ్యే అవకావం ఉంది. సంబంధిత మున్సిపల్ విభాగం అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.



ప్రమాదకర మలుపు

రామగుండం: పట్టణంలోని పాత ఎంపీడీవో కార్యాలయం వెనుక వైపు రైల్వేస్టేషన్ ప్రధాన రహదారిలో ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. గోదావరిఖని నుంచి రైల్వేస్టేషన్‌కు వచ్చే వాహనదారులు రైల్వేస్టేషన్ నుంచి గోదావరిఖని వైపు వెళ్లే వాహనాలు ఎదురెదురు కావడంతో ఒక్కసారిగా వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ఫలితంగా రోడ్డు పక్కనున్న కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా మరికొద్ది రోజుల్లో ఎంపీడీవో కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభం కానుంది. అధికారులు సత్వరమే స్పందించి మూలమలుపు వద్ద డివైడర్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని స్థానికులు కోరుతున్నారు.

కార్మిక రాజ్యస్థాపన సీఐటీయూ లక్ష్యం


మాట్లాడుతున్న ఎరవెల్లి ముత్యంరావు

సుల్తానాబాద్: కార్మికరాజ్య స్థాపన సీఐటీయూ లక్ష్యమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. పట్టణంలోని పెద్దమ్మ ఆలయం వద్ద గురువారం సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'సరళీకృత విధానాలు-సవాళ్లు- కార్మికవర్గం కర్తవ్యం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాజమల్లు, ఆపరేటర్ల సంఘం కార్యదర్శి బ్రహ్మచారి, స్వామి, ప్రసాద్, రమేశ్, రవీందర్, ఓదెలు, లింగయ్య, రాజు, రాజమౌళి, ఓదెలు, సంపత్, లక్ష్మయ్య, వెంకటేశ్, రాజేశ్, రాకేశ్, తిరుపతిరెడ్డి, మంజూర్, విలాస్, స్వామి, రమేశ్ పాల్గొన్నారు.

దుకాణ సముదాయాల కూల్చివేత సరికాదు


మాట్లాడుతున్న పుట్ట మధూకర్

రామగిరి: మండలంలోని నాగెపల్లిలో రోడ్డు విస్తరణ పేరుతో దుకాణ సముదాయాలు కూల్చివేయడం సరికాదని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. నాగేపల్లిలో కూల్చివేసిన దుకాణాలను గురువారం పరిశీలించి మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో నిరుపేదల ఇళ్లను కూల్చివేయడాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. కూల్చివేతను అడ్డుకొని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ ఓదెలు, నాయకులున్నారు.

పరామర్శ

మండలంలోని పన్నూర్ గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు ఇజ్జగిరి ప్రతాప్ గని ప్రమాదంలో మృతి చెందాడు. కాగా గురువారం పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పన్నూర్ మాజీ సర్పంచ్ అల్లం తిరుపతి, నాయకులు ఇజ్జగిరి భూమయ్య, దామెర శ్రీనివాస్ ఉన్నారు.

నాగలింగేశ్వరాలయంలో వార్షిక వేడుకలు


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాగినేడులోని నాగలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు, హోమయజ్ఞాలు నిర్వహించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు భీమాశంకర స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ కర్త రాష్ట్ర పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ దంపతులతో పాటు రాగినేడుతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం అందజేశారు.

ఉపాధి కూలీలను పట్టించుకోని అధికారులు


మాట్లాడుతున్న ముల్మూరి శ్రీనివాస్

రామగిరి: వేసవికాలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలనను మండల అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలకు సరైన సదుపాయాలు లేవని, కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. మండల అధికారుల పర్యవేక్షణ కరువైందని, క్షేత్రస్థాయిలో పట్టించుకునే వారే లేరని విమర్శించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో బీజేపీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సెంటనరీకాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

మంథని ఎంపీవోపై ఫిర్యాదు

పెద్దపల్లిరూరల్: మంథని మండల పరిషత్ అధికారి (ఎంపీవో) ఆరిఫ్‌హుస్సేన్ చేస్తున్న వేధింపులను భరించలేక పోతున్నామని మండలంలోని కార్యదర్శులు గురువారం స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మహిళా కార్యదర్శులతో ద్వంద అర్థాలు వచ్చేలా మాట్లాడటంతో పాటు వారి భర్తలను చులకనగా చేసి మాట్లాడుతూ వేదనకు గురి చేస్తున్నాడని వాపోయారు. పంచాయతీ కార్యదర్శులను తన వాహన డ్రైవర్లుగా తీసుకెళ్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పేర్కొన్నారు. ఎంపీఓ ఆరిఫ్ ఖాన్ వేధింపుల నుంచి కాపాడాలని కార్యదర్శులు కోరారు.

సంక్షిప్త వార్తలు

దొరికిన హుండీ దొంగ

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ప్రగతినగర్ వద్దగల అయ్యప్ప ఆలయంలో హుండీ పగులగొట్టి సొమ్ము అపహరించుకెళ్లిన దొంగను గురువారం పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన కంతెల శ్రీనివాస్ కొంతకాలంగా పెద్దపల్లిలో ఉంటూ సెంట్రింగ్ పనులు చేస్తున్నాడని ఏఎస్సై రవీందర్‌రావు తెలిపారు. గతంలోనూ దొంగతనం కేసులో శ్రీనివాస్ శిక్ష అనుభవించాడన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

జూలపల్లి: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏఎస్సై శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని కళాశాల మైదానంలో గురువారం యువతకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఉన్నత లక్ష్యం సాధనలో క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. హెచ్‌సీ శ్రావణ్‌కుమార్, సిబ్బంది మరియ, సతీశ్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్లూరి శ్రీనివాస్ ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతోపాటు 30 మంది నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పార్టీలో చేరారు.

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

కోల్‌సిటీ: గోదావరిఖని పరశురాంనగర్‌కు చెందిన బందెల ఐలయ్య ఇటీవల మృతి చెందాడు. అతడి అవయవాలను కుటుంబసభ్యులు దానం చేశారు. ఐలయ్య కుటుంబానికి మమత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రూ.25వేలు ఐలయ్య భార్య రాజమణికి అందించారు. అవయవదానం చేసిన అయిలయ్య కుటుంబ సభ్యులకు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ అభినందన పత్రాన్ని అందజేశారు. మమత హైస్కూల్ కరస్పాండెంట్ రాజమల్లు, మనోజ్‌కుమార్, మల్లేశ్, గంగాధర్, రామస్వామి, వెంకటేశ్, ఆంజనేయులు, శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

నేత్రదానం

కోల్‌సిటీ: గోదావరిఖని జవహర్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ తల్లి కొప్పుల రాజనర్సమ్మ(70) బుధవారం రాత్రి మృతి చెందారు. కాగా ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. గురువారం సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి నూతి సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు సీనియర్ టెక్నీషియన్ సతీశ్ ద్వారా సేకరించారు. అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిధి సురేశ్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సర్టిఫికెట్ అందజేశారు.

ఆంజనేయ స్వాములకు బిక్ష

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ వేంకటేశ్వరాలయంలో గురువారం మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ ఆంజనేయ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు.

కోదండ రామాలయంలో బిక్ష

గోదావరిఖనిటౌన్: మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక శ్రీకోదండ రామాలయంలో హనుమాన్ దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు చేశారు.

నేడు, రేపు ఏఐటీయూసీ కమిటీ సమావేశం

గోదావరిఖని: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సమావేశాలు శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి కవ్వంపల్లి స్వామి తెలిపారు. సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పాల్గొంటారన్నారు.

ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రామగిరి: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గురువారం క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. 190 ఖాళీ క్వార్టర్లు ఉండగా ఫ్రెష్ అలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కోసం 116 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి తెలిపారు. 41 మంది ఉద్యోగులు హాజరై 36 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారని, వారికి త్వరలోనే అలాట్‌మెంట్ లెటర్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, డీవైపీఎం గుర్రం శ్రీహరి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సీ రెడ్డి, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి సాయికృష్ణ, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-1 ఏరియా 11 ఇంక్‌లైయిన్ గనిలో జరిగిన ప్రమాదంలో ఇజ్జిగిరి ప్రతాప్ మృతికి కారణమైన సింగరేణి అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కాలనీ సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం పూర్తిగా బాధ్యత వహించి ప్రతాప్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూడలని కోరారు. గురువారం నిర్వహించాల్సిన సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్జీ-2 సీఐటీయూ నాయకులు వినాయ్, ప్రవీణ్‌కుమార్, ఉల్లి మొగిలి పాల్గొన్నారు.

గని ప్రమాద కారకులపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లిరూరల్: రామగుండం రీజియన్ 11ఇంక్‌లైన్ గనిలో జరిగిన ప్రమాదంలో ఇజ్జగిరి ప్రతాప్ మృతికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. రక్షణ పరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. గని అధికారులపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని, మృతుడి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవాలి

జూలపల్లి: వయో వృద్ధులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఎల్డర్లీ క్లినిక్ నిర్వహించి, వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. మందులు అందజేశారు. సూపర్‌వైజర్ వసంత, ఎంఎల్‌హెచ్‌పీ సుష్మిత, ఏఎన్‌ఎం సరిత ఉన్నారు.

వడదెబ్బతో పలువురికి అస్వస్థత


ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్న తిరుమల

ఓదెల: ఓదెల గ్రామానికి చెందిన పలువురు వడదెబ్బకు అస్వస్థతకు గురయ్యారు. గురువారం ఎండతీవ్రతకు ఓదెల గ్రామానికి చెందిన తిరుమల, కుమార్, ఏపీఎం లతమంగేశ్వరీ వాంతులు, వీరేచనాలు, లోబీపీ కావటంతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ షాబోద్దీన్ ఆధ్వర్యంలో వారికి చికిత్స అందజేశారు.

ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం


వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో

కమాన్‌పూర్: పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని ఆర్డీవో హనుమనాయక్ అన్నారు. కమాన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న 36 ధరణి రికార్డులను పరిశీలించి పరిష్కరించారు. ప్రభుత్వం ధరణి పోర్టల్లో చేసిన మార్పుల్లో ఆర్డీవోకు అనుసంధానం చేసిన వివిధ మాడ్యూల్ దరఖాస్తులను పరిశీలించారు. కుల, నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలను ఎప్పటికప్పుడు జారీ చేయాలని సిబ్బందికి సూచించారు. మట్టి, ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. తహసీల్దార్ ఆరిఫొద్దిన్, డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ మహేశ్, ఆర్ఐలు సంధాని, రవీందర్, జూనియర్ అసిస్టెంట్ మాల్యారెడ్డి పాల్గొన్నారు.

కూచిరాజ్‌పల్లి వంతెన పనులు ప్రారంభించండి


మాట్లాడుతున్న నాయకులు

మంథని: మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్‌పేట నుంచి కూచిరాజ్‌ప వరకు బొక్కలవాగుపై నిర్మించనున్న వంతెన పనులు త్వరగా ప్రారంభించాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ కాయిత సమ్మయ్య కోరారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.6కోట్లు మంజూరు చేసి పనుల కోసం శంకుస్థాపన జరిగిందన్నారు. శంకుస్థాపన చేసి ఆరునెలలు కావస్తున్నా పనులు ప్రారంభం కాలేదని, నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, నాయకులు మాచిడి రాజుగౌడ్, పుప్పాల తిరుపతి, మాచిడి సత్యనారాయణ, గొబ్బూరి వంశీ, పర్సవేన పెద్ద శంకర్ తదితరులు ఉన్నారు.

ఒలింపిక్ సంఘం ఎన్నికల బరిలో జూడో సంఘం కార్యదర్శి


నామినేషన్ వేస్తున్న మహేందర్

సుల్తానాబాద్: తెలంగాణ ఒలింపిక్ సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ 25న విడుదలైంది. నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. కాగా పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ తెలంగాణ ఒలింపిక్ సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ పదవికి నామినేషన్ దాఖలు వేశారు. ఆయన గురువారం హైదరాబాద్‌లోని ఒలంపిక్ భవన్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మాజీ జడ్జి సి.ప్రవీణ్ కుమార్‌కు నామినేషన్ పత్రాలను అందించారు. ఆయన వెంట రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు


గోదావరిఖని: కేక్ కట్ చేస్తున్న నాయకులు

గోదావరిఖని: రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మేయర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రామగిరి: సెంటనరీకాలనీ శ్రీపాదభవన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి సంబారాలు నిర్వహించుకున్నారు.

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో యూత్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య నేతృత్వంలో మొట్లపల్లి శ్రీసీతారామాలయంలో మాజీ సర్పంచు తులా మనోహర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

మంథని: మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్‌బాబు పుట్టినరోజు వేడుకలను డివిజన్‌లో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కూరగాయల మార్కెట్, ఆర్టీసీ బస్టాండ్‌లో మజ్జిగ ప్యాకెట్లు, అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు నాయకులు రక్తదానం చేశారు.

ధర్మారం: ధర్మారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు.

పాలకుర్తి: మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తి మండలంలో కాంగ్రెస్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు, కన్నాల సింగిల్‌విండో చైర్మెన్ బయ్యపు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేశోరాంలో కేక్ కట్ చేశారు.

జూలపల్లి: మండల కేంద్రంలో మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు.

ముత్తారం: ముత్తారంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

సుల్తానాబాద్: పట్టణంలోని దివ్యాంగుల పాఠశాలలో కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ అన్నదానం చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీతో పాటు రామగిరి మండలం వెంకట్రావుపల్లి, ముస్త్యాలలో కాంగ్రెస్ నాయకులు మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనాథ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

తబితాలో చిన్నారులకు అన్నదానం

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమంలో శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను పార్టీ పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి అరుకాల సతీశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.